

కందుకూరులో..



మలక్ పేట : సలీం నగర్ లోని గణపతి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్ర హోమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు

# హరహర మహాదేవ.. శంభో శంకర

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

అభిషేకాలు, అర్చనలు చేసిన భక్తులు

జనంతో కిటకిటలాడిన ఆలయాలు



మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ ఆలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పూజలు చేశారు. బుధవారం శివగంగా రాజరాజేశ్వరి రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆమె కుమారుడు కౌశిక్‌రెడ్డితో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు కుమార్, పూర్ణ చంద్రారెడ్డి, నవీన్, దర్శన్, బాలరాజ్, ఆనందం, శ్రీకాంత్, రాకేశ్, హరికృష్ణ పాల్గొన్నారు.

- బడంగ్‌పేట్, ఫిబ్రవరి26

మహాశివరాత్రిని పురస్కరించుకొని పలు శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వివిధ పార్టీల నాయకులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు శివలింగానికి అభిషేకాలు చేసి పూజలు చేశారు. వీరిలో ఎమ్మెల్యేలు సబితారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

- న్యూస్‌నెట్ వర్క్, నమస్తే తెలంగాణ 26



ఎల్బీ నగర్‌లోని శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



మలక్ పేట: గడ్డి అన్నారంలోని ఉమామహేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు, చైర్మన్ లింగాల బస్వరాజు గౌడ్ తదితరులు



మన్సూరాబాద్: వీరన్న గుట్ట శివాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి దంపతులు



మన్సూరాబాద్‌లోని శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు

## పండుగ పూట.. నీళ్లు లేక అవస్థలు

బండ్లగూడ, ఫిబ్రవరి 26: రాజేంద్రనగర్ భవానీ కాలనీలో మంచినీరు రాక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మహా శివరాత్రి పండుగ పూట మంచినీళ్లు రాకపోవడంతో కాలనీలోని ప్రజలు నీళ్ల కోసం బయటకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవి కాలం ప్రారంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రోజుల్లో భవానీ కాలనీకి తాగునీటి కష్టాలు తప్పేటట్లు లేవని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజులుగా మంచినీటి సరఫరాలో తీవ్ర అంతరాయం జరుగుతోందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కనీసం పండగరోజు అయినా కూడా నీటి సరఫరా చేయకపోవడం ఏంటని కాలనీవాసులు మండిపడుతున్నారు ఇకనైనా జలమండలి అధికారులు స్పందించి భవానీ కాలనీకి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మహిళ అదృశం

కొండాపూర్, ఫిబ్రవరి 26 : ఓల్డేజ్ హోం నుంచి బయటికెళ్లిన మహిళ కనిపించకుండా పో యిన ఘటన చందానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్, దోమ మండలం కొత్తపల్లి కి చెందిన మున్నూరు నరసింహులు తన తల్లి సుజాత (65)ను చందానగర్‌లోని అమ్మానాన్న ఓల్డేజ్ హోంలో ఉంచారు. ఆమె మంగళవారం తన కొడుకు ఇంటికి వెళ్తున్నానంటూ బయటకు వెళ్లింది. ని ర్వాహకులు నరసింహులుకు ఫోన్ చేసి విషయం చెప్పారు. సుజాత తన ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులోఉన్నది.





జైహింద్ పార్కు ఎదుట కాలనీవాసులతో కలిసి నిరసన తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి

## జైహింద్ పార్కును ప్రారంభించాలి

బీఆర్ఎస్ హయాంలో పార్కు నిర్మాణ పనులు పూర్తి చేశాం

కాలనీల్లో డ్రైనేజీ సమస్యలను పట్టించుకోరా..

మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి

హయత్‌నగర్, ఫిబ్రవరి 26 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ నిధులు దాదాపు రూ.2కోట్లు వెచ్చించి హయత్‌నగర్ డివిజన్ సీటీవో కాలనీలో నాలుగు వేల గజాల విస్తీర్ణంలో నిర్మించిన జైహింద్ పార్కును వెంటనే ప్రారంభించాలని హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హయత్‌నగర్‌లోని జైహింద్ పార్కు ఎదుట బీఆర్ఎస్ నాయకులు, స్థానిక కాలనీవాసులతో కలిసి మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఇన్‌చార్జి మంత్రి సమయమివ్వకపోవడం వల్ల జైహింద్ పార్కు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలైన ఆరు కాలనీల్లో ప్రధానంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా నెలకొందన్నారు. వాటి నిర్మాణానికి కొత్తగా నిధులు కేటాయించడం లేదని, నూతన పనులకు శ్రీకారం చుట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. 15 నెలలుగా కాలనీల్లో సమస్యలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని ఆరోపించారు. డ్రైనేజీల్లో పందుల బెడద అధికమై కాలనీల్లో దోమలు విజృంభిస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలు ఇంటి పన్నులు, ఇంటి అనుమతులకు లక్షల్లో రూపాయలు చెల్లించి ఇంటి నిర్మాణాలకు అనమతులు తీసుకుంటున్నారని, మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారులు ఆయా కాలనీవాసుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నిధుల కొరత వల్లే ఆయా కాలనీలకు మౌలిక వసతులు కల్పించలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి దూరంలో ఉందన్నారు. జైహింద్ పార్కును ప్రారంభించి చుట్టుపక్కల కాలనీలైన గ్రీన్‌వుడ్‌కాలనీ, వాసవీకాలనీ, బ్లడ్ బ్యాంక్ కాలనీ, సీటీవో కాలనీల్లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆయా కాలనీవాసులకు మద్దతుగా బీఆర్ఎస్ ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, నాయకులు భాస్కర్‌సాగర్, మల్లేశ్ముదిరాజ్, మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, సీటీవో కాలనీ సింగం వెంకటేశ్వర్లు, బ్లడ్ బ్యాంక్ కాలనీ నరసింహారెడ్డి, గ్రీన్‌వుడ్ కాలనీ వాసి గణేశ్‌రెడ్డి, వాసవీ కాలనీకి చెందిన రవి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి తరలిరండి

బండ్లగూడ, ఫిబ్రవరి 26 : మార్చి 1న రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి పటోళ్ల కార్తీకరెడ్డి జన్మదినం సందర్భంగా శంషాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు శ్రీ వర్ధన్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు.

## నేడు 15 కాలనీలకు విద్యుత్ కోత

**బోడుప్పల్:** బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో గురువారం పదిహేను కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. రాఘవేంద్ర కాలనీ, సాయి మారుతి నగర్, కేశవ్ నగర్ కాలనీ, మెయిన్ రోడ్ సిద్ధార్థ్ స్కూల్ ఏరియా, ఉదయలక్ష్మి నగర్, ఆకృతి టౌన్‌షిప్, ఈస్ట్ బాలాజీ హిల్స్ కాలనీ, బాలాజీ హిల్స్ కాలనీ, పద్మావతి నగర్, స్వరూప్ నగర్ కాలనీ, వెస్ట్ బాలాజీ హిల్స్, రోహిత సాయి డెవలపర్స్ ఏరియా, ఈస్ట్ బృందావన్ నగర్ కాలనీ, వెస్ట్ బృందావన గారు కాలనీ, శ్రీనివాస కాలనీ, సత్తిరెడ్డి కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు.

**జవహర్‌నగర్‌లో..**

**జవహర్‌నగర్:** 11కేవీ లక్ష్మీనర్సింహ ఫీడర్ పరిధిలో చెన్నాపురం, బీరప్పగడ్డ, ఆదర్శ్‌నగర్, సింగిల్‌బెడ్ రూమ్ ఇండ్లు, రేణుకానగర్, వికలాంగులకాలనీ, లక్ష్మీనర్సింహస్వామిగుట్ట, ముత్తుస్వామికాలనీ, సిటిజన్స్‌కాలనీ, సుస్మితానగర్, సాయిబాబా ఆలయం, మూడుగుళ్ళు, చిలుకలబిల్డింగ్, అయ్యప్పస్వామి ఆలయ ప్రాంతా ల్లో గురువారం మధ్యాహ్నం 12నుంచి 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నమని ఏఈ సాంబశివరావు తెలిపారు.

## అలరించిన నృత్య ప్రదర్శనలు

**ఉప్పల్ , ఫిబ్రవరి 26:**ఉప్పల్ శిల్పారామంలో శివరాత్రి పండు గ సందర్భంగా పార్కి స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డాక్టర్ సాయి జీవన బృందం చే కథక్, భరతనా ట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. గణేశ్ వందన, కాళీ కౌతం, అభినయ్ గీత్, కీర్తనైతుల సీదాస్ భజన, వర్ణం, సరస్వతి , శివకైలాశోన్కి వాసి మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమం లో కిషన్, మనస్వి, తేజేశ్వర్, సర్గ, జీవనలు ప్రదర్శించి మెప్పించారు.



క్రీడాకారులను అభినందిస్తున్న భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహ్మద్ రఫిక్ తదితరులు

## ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణించాలి

సైదాబాద్, ఫిబ్రవరి 26: తెలంగాణ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతల సన్మాన కార్యక్రమంలో భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ హాజరై విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతి ఒక్కరూ నైపుణ్యం పెంపొందించుకొని క్రీడా రంగాల్లో రాణించాలన్నారు.

## ఉపవాస భక్తులకు పండ్లు పంపిణీ





వనస్థలిపురం, ఫిబ్రవరి 26 : శివరాత్రి సందర్భంగా ఉపవాస భక్తులకు మల్లికార్జున భక్తసమాజం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. సమాజం అధ్యక్షుడు, ఉమారామలింగేశ్వర దేవస్థానం చైర్మన్ ముద్దగౌని సతీశ్‌కుమార్‌గౌడ్ పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కలప తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**మేడ్చల్, ఫిబ్రవరి 26:** కలప తరలిస్తున్న ట్రాక్టర్లను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. మేడ్చల్-మజీద్‌పూర్ దారిలో అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీవాణి మంగళవారం రాత్రి పూడూరు చౌరస్తా సమీపంలో పట్టుకొని, కండ్లకోయ లో ఉన్న ఆక్సిజన్ పార్కుకు తరలించారు. ఈ విషయమైన డిప్యూటీ రేంజ్ అధికారిని వివరణ కోరగా అనుమతుల్లేకుండా తరలిస్తున్న ట్టు భావించి, పట్టుకున్నామని తెలిపారు. అయితే వారిని వద్ద అనుమతులు ఉన్నాయా అని అడుగగా ఉన్నాయని చెప్పారని, అనుమతులు చూపించడంతో వదిలిపెట్టినట్టు ఆమె వివరించారు.

## మట్టిని తరలింపును అడ్డుకున్న తండావాసులు

**మేడ్చల్, ఫిబ్రవరి 26:** మండల పరిధి లో ని రావల్‌కోల్ పంచాయతీ ఖాసీంభాయి తండా నుంచి అక్రమ మట్టిని తరలిస్తుండగా తండావాసులు అడ్డుకున్నారు. రావలోకోల్ గ్రామానికి చెందిన కొందరు అక్రమార్కులు రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా మట్టిని తరలిస్తున్నారు. మంగళవారం రాత్రి టిప్పర్లలో పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తుండగా తం డావాసులు అడ్డుకున్నారు. ప్రభుత్వ భూమి నుంచి మట్టిని తరలిస్తున్నారని రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో మట్టి తవ్వకాలను నిలిపివేసి, టిప్పర్లను అక్కడి నుంచి తరలించారు.అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తండావాసు లు డిమాండ్ చేశారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు



వీధిదీపాల మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మాలాద్రి

సైదాబాద్ ఫిబ్రవరి 26 : కాలనీవాసులకు రాత్రివేళలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ సిబ్బందిని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి ఆదేశించారు. డివిజన్ పరిధిలోని కరణ్‌బాగ్‌కాలనీలో కొనసాగుతున్న విద్యుత్ సమస్యలు, మరమ్మతు పనులను కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మాలాద్రితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలోని విధిదీపాలు సక్రమంగా వెలగడం లేదని, అదే విధంగా కొన్నిచోట్ల స్తంభాలకు చెట్ల కొమ్మలు అడ్డంగా ఉండడం వల్ల వెలుతురు రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. ల్యాండర్ సాయంతో అనేక ప్రాంతాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మాలాద్రి, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, రవి, శరత్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## శిల్పారామంలో శివరాత్రి ఉత్సవాలు



కొండాపూర్ : మాదాపూర్ లోని శిల్పారామంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సిద్ధ నాట్య కళా సమితి ఆధ్వర్యం లో " నాట్య అంజలి " ఉత్సవాన్ని నిర్వహించారు. సుందరి రవి చంద్ర, డాక్టర్ పేరిణి కుమార్, హైమావతి, జయ కవి, శిరీష, బాలాజీ, శ్రీవల్లి రావు, నివేదిత, శృతికిరణ్ శిష్య బృందాలు లింగాష్టకం, శివస్తుతి, భో శంభో, రవాణా కృత శివ తాండవం, శంకర గిరిజ పతి, గంగాధరవర, అంగీకారం భువనం, పంచమూర్తి కౌతం, కాలభైరవాష్టకం అంశాలను ప్రదర్శిం చారు. యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషు బాబు, నాట్య మయూరి డాక్టర్ సత్య ప్రియాలు ముఖ్య అతిథులుగా విచ్చేసి గురువులు, కళాకారులను అభినందించారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



నాగోల్ నర్సింహ స్వామి కాలనీ ఫేస్-2 కార్యవర్గ సభ్యులు

ఎల్బీనగర్, 26: నాగోల్‌లోని నరసింహస్వామి కాలనీ ఫేస్ – II రెసిడెంట్స్ కొత్త ఎగ్జిక్యూటివ్ బాడీని ఎన్నుకోవడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ బాడీ అధ్యక్షుడిగా విజయ్‌సింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కాశీరావు, సురేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి మురళి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీపతిరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శిరీష, కోశాధికారిగా సుధాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నటరాజ్ ఎన్నికయ్యారు.

## నగదు బహుమతి అందజేత



నగదును అందజేస్తున్న శ్రీరాములు యాదవ్ తదితరులు

కందుకూరు, ఫిబ్రవరి 26 : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో రూ.2500 చొప్పున మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్ అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరసింహారెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు పాండు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:ఎమ్మెల్యే

**కాప్రా, ఫిబ్రవరి 26:** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని కాలనీల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కాప్రా డివిజన్ పరిధి శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను కాలనీవాసులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరి నవీన్ గౌడ్, ఎంకే బద్రుద్దీన్, మల్లారెడ్డి, గణేశ్, కాశీనాథ్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగరాజు, కిరణ్, రమేష్, సుధీర్, రవికాంత్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాప్రా డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి బుధవారం ప్రారంభించారు.



శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



## గ్లోబల్ సోలిటరీ స్కూల్ అల్యూమిని కార్యక్రమం

లంగర్ హౌస్ సమీపంలోని అత్తాపూర్‌లో ఉన్న గ్లోబల్ సోనిటరీ స్కూల్‌లో అల్యూమినీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన డాన్సులు అందరినీ అలరించాయి.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 26

## బ్యూటీగ్రీన్ రిసార్ట్‌లో పుణ్యస్నానాలు



బ్యూటీగ్రీన్‌లోని రిసార్ట్‌లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 : మహా కుంభమేళ జరుగుతున్న ప్రయాగ్‌రాజ్ నది నీటిని భక్తుల కోసం హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి బ్యూటీగ్రీన్ రిసార్ట్ నిర్వాహకులు పేర్కొన్నారు. తెచ్చిన ఆ నీటిని రిసార్ట్‌లోని స్విమ్మింగ్ పూల్ నీటిలో కలిపి ఉచితంగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే విధంగా సౌకర్యం కల్పించినట్లు నిర్వాహకులు గోకుల్, అనూఫ్‌కుమార్, శంకర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా కుంభమేళకు వెళ్లలేని భక్తుల కోసం ప్రయాగ్‌రాజ్ నుంచి 20లీటర్ల నీటిని తీసుకొచ్చి ఇక్కడ ఉన్న స్విమ్మింగ్‌పూల్‌లో కలిపి భక్తులు ఉచితంగా పుణ్యస్నానాలు ఆచరించే విధంగా సౌకర్యం కల్పించిన్నట్లు చెప్పారు. ఉదయం నుంచి దాదాపు 1000 పైగా భక్తులు వచ్చి పుణ్యస్నానాల చేశారన్నారు. వారి ఉచితంగా భోజన వసతి కూడా కల్పించామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండుఇస్తారి, మల్లికార్జున్, మైలారం రాజు, సిద్ధయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిజాం కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

సుల్తాన్ బజార్,ఫిబ్రవరి 26: విద్యాసంస్థల పనితీరును- నాణ్యతా ప్రమాణాలను అంచనా వేసి గుర్తింపును ఇచ్చేందుకు యూ జీసీ – న్యాక్ బృందం సభ్యులు రెండు రో జుల పాటు నిజాం కళాశాలను సందర్శించా రు. ఈనెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు చెందిన న్యాక్ ( నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ ) సభ్యులు నిజాం కళాశాలలోని ప్రిన్సిపాల్ కార్యాలయంతో పాటు ప్లేస్ మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఈఓసీ, పరీక్షల విభాగం, విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, క్రీడా విభాగం మొదలైన వాటితో పా టు సోషల్ సైన్సు , కామర్స్ , సైన్స్, మేనేజ్మెంట్ లకు సంబంధించిన వివిధ డిపార్ట్ మెంట్‌లను న్యాక్ బృందం సభ్యులు పరిశీలించారని నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రాజశేఖర్ తెలిపారు. అనేక అంశాలపై న్యాక్ బృందం సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరించినట్లు తెలిపారు. చారిత్రక నిజాం కళాశాల ప్రగతి ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకుపోయేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా తమ కళాశాలకు సూచనలు సలహాలు చేసి సహకరించిన ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేశ్‌రెడ్డి, ఓఎస్‌డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ లావణ్య, నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉపేందర్‌లకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపా రు.

## ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

కాచిగూడ, ఫిబ్రవరి 26: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కు చెల్లించవలసిన రూ.4,500 కోట్ల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ నాయకుల ఆధ్వర్యంలో నింబోలి అడ్డ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా రాజేందర్ పటేల్ గౌడ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు గత మూ డేండ్ల నుంచి ఫీజులు చెల్లించడం లేదని, బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమానులు విద్యార్థుల కోర్సులు పూర్తయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు, సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.